క్లుప్తంగా

రూ.3.50లక్షల విరాళం



మద్నూర్(జుక్కల్): మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగిశెట్టివార్ సంతోష్.. పాపమ్మదేవి, దుర్గామాతా ఆలయాల అభివృద్ధి కోసం రూ.3.50లక్షల విరాళాన్ని శనివారం అందజేశారు. పాపమ్మదేవి ఆలయానికి రూ.2.51 లక్షలు, దుర్గామాతా ఆలయానికి రూ.లక్ష నగదును తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేశారు. ఆరు నెలల క్రితం మండల కేంద్రంలోని గంగిశెట్టి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి సంతోష్ రూ.3.50 లక్షలు అందజేసిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో సర్పంచ్ సురేశ్, గ్రామస్తులు గంగాధర్, శివాజీ అప్ప, సునీల్, బాలు, అజయ్, యోగేశ్, అరవింద్, ప్రకాశ్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ పండుగ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండల కేంద్రంలో శనివారం పెద్దమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. నూతనంగా తయారు చేయించిన ఆలయ గోపురాన్ని ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

తండాల్లో తనిఖీలు

రాజంపేట: మండలంలోని షేర్‌శంకర్ తండా, ఎల్లారెడ్డిపల్లి తండా, ఎల్లాపూర్‌తండా, నడిమి తండాల్లో ఎక్సైజ్ పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. నాటుసారా తయారీ, గంజాయి, లిక్కర్ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌రావు హెచ్చరించారు. అనంతరం సిద్దాపూర్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ మోహినొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు రూ.25 చొప్పున చెల్లించాలని ఏఐటీయూసీ, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. రూ.20కిపైగా ఖర్చయ్యే అల్పాహారానికి ప్రభుత్వం కేవలం రూ.10చెల్లిస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి అన్నారు. ఎండీఎం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలరాజు, నాయకులు దశరథ్, రియాజుద్దీన్, సాయిలు పాల్గొన్నారు.

గోలిలింగాలలో వాలీబాల్ టోర్నీ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలం గోలిలింగాలకు చెందిన నీరడి ప్రవీణ్‌కుమార్ తన తల్లిదండ్రులు బాలక్రిష్ణయ్య, కమలమ్మ జ్ఞాపకార్థం శనివారం వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. మొత్తం 14 జట్లు పాల్గొన్నాయి. విన్నర్‌గా గోపాల్‌పేట, రన్నర్‌గా రాజిరెడ్డిపల్లి జట్లు నిలిచాయి. విజేతలకు నగదు బహుమతులతోపాటు షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, నాగిరెడ్డిపేట ఎస్సై రాజు, పంచాయతీ కార్యదర్శి మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ టోర్నీ

గాంధారి(ఎల్లారెడ్డి): మండలంలోని సర్వాపూర్‌లో రెండురోజులపాటు కొనసాగిన కబడ్డీ టోర్నీ శనివారం ముగిసింది. విన్నర్‌గా గౌరారం, రన్నర్‌గా గుడివెనుకతండా జట్లు నిలిచాయి. విజేతలకు నగదు బహుమతులు అందజేసినట్లు మాజీ సర్పంచ్ మనోహర్‌రావు తెలిపారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన అబ్బ మహేశ్ తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా 30పేద కుటుంబాలకు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల నేతలు అబ్బ బాల్‌కిషన్, శ్రీనివాస్‌గౌడ్, ప్రేమ్‌రాజు, రమేశ్, నీలం రవి పాల్గొన్నారు.

ఘనంగా నరసింహరామశర్మ జయంతి



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్‌లో కొలువుదీరిన సరస్వతి ఆలయంలో బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహరామశర్మ 81వ జయంతిని శనివారం నిర్వహించారు. ఆలయ అర్చకులు దత్తాత్రిరావు, విజయ్ పాండే, రమేశ్‌జోషి, ప్రమోద్ మిశ్రా, ఆలయ నిర్మాణదాత పార్శి విఠల్ పటేల్ కరుణ శ్రీ దంపతులు, కొండా మహదేవ్ గుప్తా ఉమారాణి దంపతులు, బొందుగుల వెంకటేశం, కోలాల సిద్దాగౌడ్, రోండ్ల నారాయణరెడ్డి, బాలరాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇస్కాన్ భగవద్గీత సత్సంగం

కామారెడ్డి అర్బన్: అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) స్థానిక మెడికల్ అసోసియేషన్ భవనం వద్ద ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు భగవద్గీత సత్సంగం నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి వెంకటదాసు శనివారం తెలిపారు. భజన, కీర్తన, భగవద్గీత ప్రవచనాలు, మహాప్రసాదం కార్యక్రమాలుంటాయన్నారు.

కుంకుమార్చనలు.. అన్నదానాలు

– భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండపాల్లో ప్రతిరోజూ కుంకుమార్చనలు, అన్నదానాలు, ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. చిన్నారులు, యువతులు, మహిళలు దాండియాతో సందడి చేశారు. ఎల్లారెడ్డిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఛప్పన్ భోగ్ (56 రకాల) నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. భిక్కనూరు మండలం జంగంపల్లిలోనూ ఛప్పన్‌భోగ్ నైవేద్యాలను సమర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



కామారెడ్డిలో అమ్మవారి పల్లకీసేవ



అంతంపల్లిలో దుర్గాహోమం చేస్తున్న భక్తులు



దేవునిపల్లిలో కుంకుమార్చన



లింగాపూర్‌లో దీపాలంకరణ



దేవునిపల్లిలో దాండియా ఆడుతున్న మహిళలు



దేవునిపల్లిలోని మండపంలో భవాని మాలధారులు



ఉత్తునూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



జంగంపల్లిలో అమ్మవారికి సమర్పించిన 56 రకాల నైవేద్యాలు



తాడ్వాయిలో కుంకుమపూజ



లింగంపేటలో..



నిజాంసాగర్ మండలం మాగిలో..



బాన్సువాడలో పూజలందుకుంటున్న అమ్మవారు



కామారెడ్డిలోని పెద్దబజార్‌లో అన్నదానం..



తలమడ్లలో..



నర్వలో..

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..



చిన్నమల్లారెడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సదాశివనగర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : బతుకమ్మ సంబురాలతో పట్టణాలు, పల్లెలు సందడిగా మారాయి. తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మలను ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో పూజించి ఆడిపాడారు. నస్రుల్లాబాద్, పెద్దకొడప్‌గల్, పిట్లం, సదాశివనగర్, కామారెడ్డి రూరల్, మద్నూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ, పలుచోట్ల అట్ల బతుకమ్మ నిర్వహించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి, కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తన స్వగ్రామమైన పోచారంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తన సతీమణి పుష్పతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. దేశాయిపేటతోపాటు బాన్సువాడలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడలో ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మ, ఆకట్టుకుంది.



వెల్గనూర్‌లో..



కామారెడ్డి ఆర్టీసీ డిపోలో..



బీర్కూర్‌లో పీఎస్ఆర్ బతుకమ్మతో గ్రామస్తులు



కామారెడ్డి డెయిరీ కళాశాలలో..

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



ఘన్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్/మాచారెడ్డి: కామారెడ్డి పట్టణంలోని 37వ వార్డు, మాచారెడ్డి మండలం ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు శనివారం గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కామారెడ్డిలో నాయకులు నందు, రాజశేఖర్, ప్రశాంత్, సురేశ్, ఘన్‌పూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్‌నాయక్, నాయకులు నౌసీలాల్, బ్రహ్మానందరెడ్డి, సతీశ్, శ్రీను, శంకర్‌నాయక్, అస్లాం, బన్సీలాల్, తిరుపతి, మహేశ్, సంతోష్, సదార్ నాయక్, శ్రీనివాస్, సంజీవ్, స్వామి, సుబ్బు, రవి, మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో వస్తున్నారు



శెట్లూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధే

బిచ్కుంద(జుక్కల్) : డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ బీజేపీ, ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్.. రెండు పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నాయని, వారి మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌సింధే అన్నారు. శెట్లూర్, ఖద్గాం, గోపన్‌పల్లి, గుండెకల్లూర్, మిషన్‌కల్లాలిలో ఆయన శనివారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులు ఖర్చు చేసిందన్నారు. బీఆర్ఎస్ కొత్త మేనిఫెస్టోతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, పేదలకోసం ఎందుకు పథకాలు అమలు చేయడం లేదని, ఓటు కోసం వస్తే వారిని ఈ విషయమై నిలదీయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, వైస్ ఎంపీపీ రాజు, యూత్‌నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు హరీశ్‌సింధే, నాల్చర్ రాజు, బాలు, వెంకట్‌రావు, హన్మండ్లు రాంరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



బీఆర్ఎస్‌లో చేరిన వారితో విప్ గంప గోవర్ధన్



పార్టీలో చేరిన వారితో ముజీబొద్దీన్, నిట్టు

రామారెడ్డి(ఎల్లారెడ్డి)/కామారెడ్డి టౌన్ : అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని కామారెడ్డి ఎమ్మెల్యే గంపగోవర్ధన్ అన్నారు. రామారెడ్డి మండలం అన్నారం, మాచారెడ్డికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌కు నాయకులు, కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ యువకులు 75 మంది గంప గోవర్ధన్ సమక్షంలో, జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్ సమక్షంలో పట్టణానికి చెందిన 150 మంది కేసీఆర్‌కు మద్దతుగా శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ దశరథ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, మండల యువజన అధ్యక్షుడు గడ్డం రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, అన్నారం గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కూడలి బాలరాజు, గడ్డం గంగారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ స్వామిగౌడ్, అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల రాజయ్య, ప్రధాన కార్యదర్శి దేవదాస్, గ్రామపంచాయతీ కో–ఆప్షన్ సభ్యుడు కుమ్మరి మురళి, రామారెడ్డి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పిట్లంలో నివాళులర్పిస్తున్న పోలీసులు



ఎల్లారెడ్డిలో...

పోలీసు అమరులకు ఘననివాళి

సాక్షి నెట్‌వర్క్: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లాలో శనివారం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సిబ్బందికి పోలీస్‌స్టేషన్ల ఆవరణలో అమరులకు ఘన నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని మౌనం పాటించారు.

రైస్ మిల్లర్స్ అధ్యక్షుడికి సన్మానం



పిట్లం(జుక్కల్): బాన్సువాడ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఉడుగుల లక్ష్మణ్‌ను పిట్లం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ లారీ ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లారీఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కరీం, సభ్యులు ఖుద్దూస్, షరీఫ్, సలీం, షాదుల్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఎల్లయ్య మృతి చెందగా, బాధిత కుటుంబానికి దివ్యాంగులు తమవంతుగా శనివారం రూ.3,300 నగదు అందజేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పుర్ర బాల్‌రెడ్డి, సిద్దరాములు, దుర్గయ్య, కొండల్‌రెడ్డి, ముత్తయ్య, బాపురెడ్డి, సిద్దరాములు, వంజరి శ్రీనివాస్, పట్లూరి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

బహుజనలకు రాజ్యాధికారం రావాలి

బీబీపేట: బహుజనులకు రాజ్యాధికారం రావాలని, బీఎల్ఎఫ్ అభ్యర్థులను అసెంబ్లీకి పంపడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి సిద్దిరాములు అన్నారు. శనివారం మండలంలోని మల్కాపూర్‌లో ఆయన ప్రచారం చేశారు. ఆంజనేయులు, సాయికృష్ణ, నాంపల్లి, సాయిబాబా, శంకర్, మురళి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వారంటీ పూర్తయిన పార్టీ

- ఆరు గ్యారంటీలను నమ్మేస్థితిలో జనాలు లేరు
- ఎమ్మెల్యే జాజాల సురేందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి: కాంగ్రెస్ వారంటీ పూర్తయిన పార్టీ అని, ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని ఆత్మకూర్, లింగంపేట మండలంలోని మాలపాటిగ్రామాలకు చెందిన నాయకులు రవి, కిషన్, శేఖర్, మల్లయ్య, భూమేశ్ శనివారం సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు, ఇవ్వని హామీలను సైతం నెరవేర్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రూ.650 పెన్షన్ ఇస్తున్నారని, తెలంగాణలో మాత్రం రూ.4వేలు ఇస్తామని మభ్యపెడుతున్నారన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట జెడ్పీటీసీలు ఉషాగౌడ్, మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జలందర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్, సొసైటీ చైర్మెన్ నర్సింలు, ముదాం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. రెండురోజుల క్రితం తాడ్వాయికి చెందిన ఉపాధ్యాయుడు దమ్మన్నగారి సంగారెడ్డి తల్లి రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంటబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వెస్ఎంపీపీ నర్సింలు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, నాయకులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మద్యం తరలిస్తే వాహనాలు సీజ్



ఎల్లారెడ్డి: వాహనాల్లో మద్యం తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తామని ఎక్సైజ్ సీఐ షాకీర్‌అహ్మద్ అన్నారు. నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ దశరథ్, కామారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ రవీందర్‌రాజు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిలో ఎక్సైజ్ అధికారులు శనివారం వాహనాలను తనిఖీ చేశారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించిన వారిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో ఎస్సై జలీలుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ రూరల్: ఈనెల 30న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల ప్రథమ మహాసభ కరపత్రాలను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేశ్, ఉపాధ్యక్షుడు కాదేపురం గంగారాం, గైని భూమేశ్, బేగరి రాములు, పుప్పాల సైదయ్య, గైక్వాడ్ రాములు పాల్గొన్నారు.

పామాయిల్ తోట పరిశీలన

భిక్కనూరు: మండలంలోని లక్ష్మీదేవునిపల్లిలో పామాయిల్ తోటలను విశ్వతేజ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ మల్లేశ్వర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ శనివారం పరిశీలించారు. రైతులు పామాయిల్ సాగుకు ముందుకు రావాలన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నవీన్‌గౌడ్

మాచారెడ్డి(కామారెడ్డి) : మండలంలోని చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మిద్దె నవీన్‌గౌడ్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు గణేశ్‌నాయక్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

మసీద్ నిర్మాణ పనులు ప్రారంభం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలకేంద్రంలోని నాలే హజార్, లాల్ సాబ్ పీర్లను ప్రతిష్ఠించడానికి మసీదు నిర్మాణం పనులను దాత మమ్మద్ ఖాసిఫ్ శనివారం ప్రారంభించారు. తన తండ్రి మమ్మద్ ఖలీమొద్దీన్ జ్ఞాపకార్థం మసీదు నిర్మాణం చేపడుతున్నట్లు దాత తెలిపారు. ప్రభురాజం, అల్లూరి, బాలయ్య, లక్ష్మయ్య, స్వామి, రమేశ్, అశోక్, భాష తదితరులు పాల్గొన్నారు.

సేవాగఢ్ మందిరం వద్ద పూజలు

ఎల్లారెడ్డి: మండలంలోని సోమర్యాగడితండా వద్ద నిర్మిస్తున్న సేవాగఢ్ మందిరం వద్ద బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్, మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంజారా సంఘం నాయకులు లింబేష్‌నాయక్, లకావత్ రవి, యశ్వంత్‌పవార్, సొసైటీ చైర్మెన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో కార్డన్‌సెర్చ్

దోమకొండ: మండలంలోని గొట్టుముక్కలలో పోలీసులు శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. భిక్కనూర్ సీఐ తిరుపతయ్య, దోమకొండ ఎస్సై మురళి, ఏఎస్సై సుబ్రహ్మణ్యచారి, సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్‌ఫోన్ల అప్పగింత

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేటకు చెందిన మత్తమాల రవి, పోచారం గ్రామానికి చెందిన ఏముల నరేశ్‌కుమార్ ఇటీవల వారి మొబైల్‌ఫోన్లను ఇటీవల పోగొట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన నాగిరెడ్డిపేట పోలీసులు సీఈఐఆర్ నంబర్ల ద్వారా వారి మొబైల్‌ఫోన్లను గుర్తించారు. ఎస్సై రాజు శనివారం బాధితులకు మొబైల్‌ఫోన్లను అప్పగించారు.

వరిని పరిశీలించిన సైంటిస్టులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మెంగారం గ్రామానికి చెందిన బాలయ్య సాగుచేస్తునన వరి పంటను మాల్తుమ్మెద ఏరువాక సైంటిస్టు రేవంత్‌నాథ్ శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు నాగరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ట్రాక్టర్ సామగ్రి చోరీ

భిక్కనూరు: మండలంలోని కంచర్లలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ సామగ్రి చోరీకి గురైనట్లు భిక్కనూరు ఎస్సై సాయికుమార్ శనివారం తెలిపారు. కార్యదర్శి చిట్టబోయిన రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. చోరీకి గురైన సామగ్రి విలువ రూ.6వేలు ఉంటుందన్నారు.